1. ఎనలేని పాపకూపమున – నేను – తనికి మినుకుచును నే – దరిఁ గానకు డన్ = కనికరముఁ బెంచి నా యందు – వేగఁ – గొని పోవ నా మేలు – కొర కిందు వచ్చె ॥ఈలాటి॥
2. పెనుగొన్న దుఃఖాబ్ధిలోన – నేను – మునిఁగి కుములుచు నేడు – పునగుందు నపుడు = నను నీచుఁడని త్రోయలేక – తనదు – నెనరు నా కగుపరచి – నీతిఁజూపించె ॥ఈలాటి॥
3. నెమ్మి రవ్వంతైన లేక – చింత – క్రమ్మిపొగలుచు నుండ – గా నన్ను ఁ జూచి = సమ్మతిని ననుఁ బ్రోవఁ దలఁచి – కరముఁ – జాఁచి నా – చేయిబట్టి – చక్కఁగా బిలిచె ॥ఈలాటి॥
4. పనికిమాలిన వాఁడనైన – నేను – కనపరచు నాదోష – కపటవర్తనము = మనసు నుంచక తాపపడక యింత – ఘనమైన రక్షణ – మును నాకుఁ జూపె ॥ఈలాటి॥
5. నా కోర్కె లెల్ల సమయములన్ – క్రింది – లోక వాంఛల భ్రమసి – లొంగెడు వేళన్ = చేకూర్చి దృఢము చిత్తమునన్ – శుభము – నా కొసంగె జీవింప – నా రక్షకుండు ॥ఈలాటి॥
6. శోధనలు ననుఁ జుట్టినపుడు – నీతి – బోధ నా మనసులోఁ – బుట్టించి పెంచి = బాధ లెల్లను బాపి మాపి – యిట్టి యాదరణఁ జూపెనా యహహ యేమందు ॥ఈలాటి॥

– రావూరి రంగయ్య

## 166 పాపియెడల యేసు ప్రేమ

రా – యదుకుల కాంభోజి (చాయ: ధరణిలోని ధనము) తా – ఆది

యేసురాజు నీదు ప్రేమ – నెంచ తరముగాదయా = దోషియైన నన్ను బ్రోవ – నీసుప్రాణమిడితివా ॥యేసురాజా॥

1. మంచివాని కొరకు నొకఁడు – మరణ మొందుటరుదుగా = అంచితమగు ప్రేమ చేత – మించి గాయము లొందినా ॥యేసు॥
2. చెయ్యరాని దుష్కర్మములుఁ – చేసి నే చెడియుండగా = అయ్యో ప్రానుమీఁ దికీవు – ఇయ్యకొని మోసితివా ॥యేసు॥



3. గెత్సేమనె వనములోకిఁ – జొచ్చి తండ్రికి చిత్తమై = యిచ్చిన నా శ్రమలపాత్రన్ – బుచ్చుకొని భరించినా ॥యేసు॥
4. హస్తము,పాదము, ప్రక్కలు – మస్తకపు గాయములలో = విస్తరించి చిందె నీ ప్ర – శస్త రక్తమంతయున్ ॥యేసు॥
5. కొండమీద నిన్నుఁజూడ – గుండెలదిరిపోవునే = నిండు ప్రేమ చేత నావగు – మెండుబాధల నోర్చినా ॥యేసురాజా॥
6. మరువలేను నీదు ప్రేమ – మరణపరియంతంబు నా = నరక బాధలన్ని నీవా – కొరతపై వహించినా ॥యేసురాజా॥
7. నిన్నుదలఁచ నా నిరీక్షణ – యున్నతము గానుండును = యెన్నడు నీ మహిమను నా – కన్నులారఁజూతునో ॥యేసురాజా॥

– చదలవాడ తామస్

## 167 క్రీస్తుని అద్భుత ప్రేమ

రా – భైరవి తా – ఆది

ఓ వింత! నా రక్షకుఁడా నాకై – నీ విలువ రక్తము కార్చితివా = జీవాధిపతి మృతిఁ జెందె నహహా పురుగు – వంటి నాకై నీ – జీవ మర్పించి నావా ॥ఓ వింత॥

1. నేను జేసిన పా – పములకు నాయన – ప్రానిమీఁదను మూల్గినావా = నేను గ్రహింపలేని – నీ జాలి కరుణ మితి – లేని ప్రేమ దీని – వలనను గనుపడుచు నున్నది ॥ ఓ వింత॥
2. పరమ శరీరుఁడు తా – మరణ రక్తంబుచేతఁ – గరుణతో నన్నుఁ బ్రోచినాఁ డా = మరుతునా యీ ప్రేమ నా – మరణంబు నందు సహా – కర్తృ కటాక్షములు – కలకాల ముందు నాతో ॥ఓ వింత॥
3. నా యేసు నాథ నీకు – నేనచ్చియున్న దెల్ల – నా లేమితోఁ బ్రేమ గదా = నియమంబు గల ప్రభువా – నీకెట్లు చెల్లించెదను – నన్ను నేనే నీకు – నర్పించుకొనుట గాక ॥ఓ వింత॥

– తామస్ హీలిన్